# వార్తా ప్రకటన

15-08-18

స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లైనా తాగునీరు వంటి కనీస అవసరాల కల్పనలో మనం చెప్పుకోదగ్గ ప్రగతి సాధించలేకపోయామన్నారు ఆర్.డబ్ల్యూ.ఎస్ (RWS&S) ఈ.ఎన్. సి కృపాకర్ రెడ్డి. దీన్ని దృష్టిలో ఉంచుకునే ముఖ్యమంత్రి కేసీఆర్ మిషన్ భగీరథను ప్రారంభించారని చెప్పారు. సిఎం కేసీఆర్ విజన్, ఆర్.డబ్ల్యూ.ఎస్ ఇంజనీర్ల పట్టుదలతో ఐదేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టు, మూడున్నరేళ్లకే పూర్తికాబోతుందున్నారు. ఇవాళ ఎర్రమంజిల్ లోని ఆర్.డబ్ల్యూ.ఎస్ కార్యాలయంలో జరిగిన 72 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఈ.ఎన్.సి కృపాకర్ రెడ్డి పాల్గొన్ని జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడిన కృపాకర్ రెడ్డి, కొన్ని అవకాశాలు జీవితంలో ఒక్కసారే వస్తాయని, అలాంటి అవకాశమే మిషన్ భగీరథ అన్నారు. తనతోపాటు డిపార్ట్ మెంట్ లో ఉన్న చాలామందికి మిషన్ భగీరథ లాంటి పెద్ద ప్రాజెక్టులో పనిచేయడం గొప్ప అనుభవం అని చెప్పారు. తెలంగాణలోని ప్రతీ ఆవాసానికి సాధ్యమైనంత త్వరగా బల్క్ గా శుద్ధి చేసిన తాగునీటిని అందించాలన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలతో, నాలుగు వారాలుగా ఆఫీస్ సబార్డినెండ్ నుంచి చీఫ్ ఇంజనీర్ వరకు అందరూ, పగలు, రాత్రి అన్న తేడా లేకుండా పనిచేస్తున్నారన్నారు. ఇదే స్ఫూర్తి, ఉత్సాహంతో పనిచేస్తే దీపావళి నాటికి ప్రతీ ఇంటికి నల్లాతో నీళ్లను అందిస్తామన్న నమ్మకం తనకు ఉందన్నారు. ఇక పంచాయితీరాజ్ ఇంజనీర్లు గ్రామాల అభివృద్ధిలో నిరంతరం పాటుపడుతున్నారన్నారని ప్రశంసించారు. మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, కాళేశ్వరం ప్రాజెక్టు, డబుల్ బెడ్ రూం ఇళ్లు, రహదారుల నిర్మాణాలతో బంగారు తెలంగాణ సాధనలో తెలంగాణ ఇంజనీర్లు చారిత్రాత్మక పాత్ర పోషిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డబ్ల్యూ.ఎస్ చీఫ్ ఇంజనీర్లు విజయపాల్ రెడ్డి, విజయప్రకాశ్, సత్యనారాయణ, వినోభాదేవి, శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీరాజ్ చీఫ్ ఇంజనీర్లు జాన్ మిల్టన్, రవికుమార్ తో పాటు ఇతర ఉన్నతాధికారులు, పెద్ద సంఖ్యలో ఉద్యోగులు పాల్గొన్నారు.

ఇంటింటికి తాగునీరు, ఇల్లాలి కష్టాలు తీరు

.